క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్‌లో పలు బాధిత కుటుంబాలకు గురువారం సీఎం ఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ అందజేశారు. సర్పంచ్ లక్ష్మీతిరుపతి, ఎంపీటీసీ గోవర్ధన్, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నర్సారెడ్డి, చిన్నారెడ్డి, మహిపాల్, రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజం కోసం పోరాడుదాం



ధర్పల్లి: మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం పోరాడాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, కారల్ మార్క్స్ పిలుపునిచ్చారు. మండలంలోని రేకులపల్లి గ్రామంలో గురువారం వారు సత్యశోధక్ సమాజ్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. నాయకులు మల్కి సంజీవ్, గులాం హుస్సేన్, చిన్న గంగాధర్, ప్రవీణ్, లక్ష్మణ్, దేవిదాస్, జగన్ ,గంగారాం ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ



ధర్పల్లి: మండలంలోని గుడి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎంపీడీవో నటరాజ్, ధరావత్ గోపాల్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రాథమిక సహకార సంఘాలు రైతులకు పంట అమ్ముకోవడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి) సొసైటీ కార్యాలయంలో గురువారం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో రూరల్ ఎమ్మెల్యే, ఎంపీ సురేష్‌రెడ్డి, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, నుడా చైర్మన్ సంజీవ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. సొసైటీ సీఈవో కృష్ణ నివేదికను చదివి విన్పించారు. అనంతరం ఈగ సంజీవ్‌రెడ్డిని సన్మానించారు. వైస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ సర్పంచులు ఎర్రన్న, చిట్టి సాయిరెడ్డి, ఈగ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రఘు, సుభాష్, రైతులు కంజర్ భూమయ్య, వేల్పూర్ భూమయ్య, గంగాధర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నిజామాబాద్‌నాగారం: సీఎం కేసీఆర్ ఆర్పీల వేతనం పెంచడంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ, గురువారం నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బిగాల సమక్షంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్పీల సంఘం అధ్యక్షురాలు స్వర్ణలత మాట్లాడుతూ.. మెప్మా ఆర్పీలకు వేతనం రూ. 4000 నుంచి రూ.6000లకు పెంపునకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మేయర్ నీతుకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

వినాయకా.. వీడ్కోలికా..



గడ్కోల్‌లో గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు



నాందేవ్‌వాడలో..

సాక్షి నెట్‌వర్క్:నవరాత్రులు పూజలందుకున్న లంబోదరుడు గురువారం గంగమ్మ చెంతకు చేరాడు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఉంచి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. బ్యాండు మేళాలు, డప్పువాయిద్యాలు, యువకుల డ్యాన్సుల మధ్య శోభాయాత్ర వైభవంగా సాగింది. మహిళలు గణేశ్‌లకు మంగళహారతులిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. విగ్రహాల శోభాయాత్ర చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. గణపతి బప్పా మోరియా, జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను పర్యవేక్షించారు. సారంగాపూర్‌లోని అమృత్ గణేష్ మండలి లడ్డు వేలంలో మొదటి లడ్డును రూ.16వేలకు షేక్ వసీం ఎన్‌సీఎస్ఎఫ్ ఉద్యోగి దక్కించుకున్నారు. అలాగే నవీపేట మండలంలోని యంచ గోదావరి నదిపై గల బ్రిడ్జి దగ్గర గురువారం వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నిమజ్జన ఏర్పాట్లను లాఅండ్‌ఆర్డర్ డీసీపీ జయరామ్‌రెడ్డి పరిశీలించారు. నగరంలో సంస్కార భారతి ఆధ్వర్యంలో గోల్ హనుమాన్ వద్ద గణేష్ మండలిలకు ఘనంగా స్వాగతం పలికారు. ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ శివకుమార్, బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ, ధన్‌పాల్ సూర్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు రత్నాకర్ పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తాను సంస్కార భారతి ప్రతినిధులు వేదికపైకి ఆహ్వానించి సన్మానించారు.



నగరంలో చిట్టి గణనాథుడిని నిమజ్జనానికి సైకిల్‌పై తీసుకెళుతున్న చిన్నారులు



సిరికొండ మండలం గడ్కోల్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు



నగరంలో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల



గాంధీచౌక్‌కు చేరుకున్న గణేష్‌శోభయాత్ర రథం,



శోభాయాత్ర రథాన్ని లాగుతున్న సీపీ



ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్



న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నగరంలో వినాయకులను నిమజ్జనానికి తీసుకువెళుతున్న నగరవాసులు



బందోబస్తును పరిశీలిస్తున్న సీపీ సత్యనారాయణ



నగరంలో చిన్నారుల నాట్య ప్రదర్శన

తెలంగాణ వ్యతిరేక పార్టీ బీజేపీ

జక్రాన్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర వ్యతిరేక పార్టీ బీజేపీ మాత్రమేనని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని పడకల్, కలిగోట్, చింతలూర్ గ్రామాల్లో గురువారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పడకల్‌లో ఇప్పటి వరకు రూ.16 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలన్నారు. జెడ్పీటీసీలు జగన్, తనుజా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ విమల రాజు, నాయకులు భోజన్న, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, సుకన్య ప్రసాద్, గంగారెడ్డి, జయ గిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



యోగశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు మాలసంఘం సభ్యుల వినతి

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో అర్హులకే దళితబంధు అందించాలని మాలసంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఆశా, అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలి



సిరికొండలో భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు



నగరంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు

సిరికొండ/ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వేర్వేరుగా చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సిరికొండలో అంగన్‌వాడీలు భిక్షాటన చేపట్టి, నిరసన తెలిపారు. నగరంలో ఆశావర్కర్లు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. నగరంలోని ధర్నాచౌక్‌లో అంగన్‌వాడీల సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు సంఘీభావం తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ నగరంలో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్, సభ్యులు గురువారం హైదబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిసి, ముదిరాజ్‌ల సమస్యలపై విన్నవించారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. అంతకుముందు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌ను కలిసి, విన్నవించారు. సంఘ ప్రతినిధులు మచ్చ శ్రీనివాస్, వెల్డింగ్ నారాయణ, సంగమేశ్వర్, తొక్కిడి సంతోష్, అత్మమల శ్రీనివాస్, సత్యనారాయణ, పిట్టల భూమయ్య, సాయన్న, రఘు, సతీష్,అబ్బులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితను కలిసిన ముదిరాజ్‌లు

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

సుభాష్‌నగర్: ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుఖసంతోషాలతో ఉండాలని గణపయ్యను ప్రార్థించినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. దుబ్బలో సార్వజనిక్ గణేష్ శోభాయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం ధన్‌పాల్ హాజరై, మాట్లాడారు. అనంతరం తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. శోభాయాత్రలో ధన్‌పాల్ యువకులతో కలిసి నృత్యాలు చేశారు. కార్పొరేటర్లు, నాయకులు పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, పంచరెడ్డి లింగం, నాగోల్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, సుక్క మధు, చందుపట్ల వనిత శ్రీనివాస్, ఎర్రం సుధీర్, కరిపే గణేష్, పవన్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి



ఖలీల్‌వాడి: జక్రాన్‌పల్లిలో ప్రేమ పేరుతో యువతిని వేధించి, హతమార్చిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత పేర్కొన్నారు. నగరంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మహిళలపై హత్యలు, హత్యాచారాలు, దాడులకు పాల్పడుతున్న మృగాళ్లపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి



నివాళులు అర్పిస్తున్న తెయూ పీడీఎస్‌యూ నాయకులు.. సిరికొండలో..

తెయూ(డిచ్‌పల్లి): స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు, ప్రైవేట్ యూనివర్సిటీలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ అధ్యక్షుడు సంతోష్ పిలుపునిచ్చారు. తెయూ క్యాంపస్‌లో గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ వీరుడు భగత్‌సింగ్ జయంతి, పద్మభూషణ్ గుర్రం జాషువ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బంజార భవన్ శంకుస్థాపనకు తరలిరండి

డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ మండలం పాంగ్రా శివారులో అక్టోబర్ 1న నిర్వహించనున్న జిల్లా బంజారా భవనం నిర్మాణ పనుల శంకుస్థాపనకు గిరిజనులు తరలిరావాలని ఆల్‌ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు శ్రీహరినాయక్ తెలిపారు. మండలంలోని నడిపల్లి తండాలో గురువారం ఆయన ఆహ్వాన పత్రికలను బంజారా పెద్దలకు అందజేశారు. తండ సదర్ నాయక్ వెంకట్‌రాం నాయక్, సర్పంచ్ ప్రమీలరాజేష్, కారోబరి గులాబ్, ఉపసర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ విఠల్‌రాథోడ్, తండా పెద్దలు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో..

నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం బంజారా ప్రజలకు అండగా ఉంటుందని మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్దాస్ నాయక్ పేర్కొన్నారు. పాంగ్రా శివారులో వచ్చే నెల 1న బంజారా భవనానికి భూమి పూజ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు గురవారం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. సర్పంచులు హరీష్ చంద్, ఆయా తాండాల పూజారులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,650	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	56,010		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	20	40	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
జిర్లీసుకాయ	40	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



డిచ్‌పల్లి లో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

డిచ్‌పల్లి/నిజామాబాద్‌నాగారం: డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నగరంలోని బర్కత్‌పూర్‌లో ముస్లిం స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎంఎస్‌వో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో మోచీ కుల సంఘ సభ్యులు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అండగా ఉంటామని తీర్మానిస్తూ, ప్రతిని గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డికి అందజేశారు. నాయకులు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.10,1.20, 7.30,10.30
మార్క్ ఆంటోని(తెలుగు)-4.30

స్క్రీన్-2 సప్త సాగరాలు దాటి(తెలుగు)-10.30, 4.30, 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -1.30 7.30

స్క్రీన్-3 7/జీ బృందావన్ కాలనీ(తెలుగు) 1.20, 7.30
జవాన్(హిందీ)- 4.30
మార్క్ ఆంటోని(తెలుగు)-10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2 7/జీ బృందావనకాలనీ(తెలుగు)-12.30, 10.20
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు) 4.00
మార్క్ ఆంటోని(తెలుగు) 7.10

స్క్రీన్-3 నచ్చినవాడు(తెలుగు)-11.00
మట్టికథ(తెలుగు)-2.00
ది నన్-2(ఇంగ్లీష్)- 4.10
ఖుషి(తెలుగు)- 6.45
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 10.10

స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-1.25
అష్టదిగ్బంధనం(తెలుగు)-4.35
చీటర్(తెలుగు)-7.30

దేవి 7/జీ బృందవన్ కాలనీ-11.00,9.00
మార్క్ ఆంటోని(తెలుగు)-2.15,6.15

నటరాజ్ జవాన్(హిందీ)

లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి

విజయ్ జవాన్(తెలుగు)